ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం | 23 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 5

## కిచక టీచర్ అరెస్ట్

పాఠశాల విద్యార్థినుల పట్ల, టీచర్ పట్ల అసభ్యకరంగా
ప్రవర్తించి, లైంగికంగా వేధించిన పిఈటి టీచర్
షీ టీం ఫిర్యాదుతో ఒక కేసు, టీచర్ ఫిర్యాదుతో మరో కేసు
రెండు కేసులు మావల పోలీస్ స్టేషన్ లో నమోదు
పాఠశాల, కళాశాల విద్యార్థు లకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన
మహిళలు, యువతులు, వి ద్యార్థినిలు అత్యవసర సమయాలలో
ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి
ఆదిలాబాద్ షీ టీం నెంబర్ 8712659953
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్



2

# ప్రతి రైతుకు భూభారతి నూతన

# ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని వివరించాలి

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను ప్రతి రైతుకు వివరించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణశాఖ అధికారులతో భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పైలట్ మండలాలలో రెవెన్యూ సదస్సులు, అవగాహన సదస్సుల నిర్వహణ, పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, మిగతా గ్రామాలలో అర్హుల జాబితా రూపకల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం అమలులో భాగంగా రాష్ట్రంలో మొదటగా నారాయణపేట, ఖమ్మం, కామారెడ్డి, ములుగు జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున నాలుగు మండలాలను ఎంపిక చేయడం జరిగిందని, ఆయా మండలాలలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అంశాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అందులో పరిష్కరించడానికి వీలు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఇతర జిల్లాలలో భూభారతి నూతన ఆర్ ఓఆర్ చట్టం లోని అంశాలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలో పొందుపరిచిన హక్కులు, అంశాలను వివరించాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు అవగాహన సదస్సులు పూర్తి చేయాలని ఆదేశించారు. పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మిగతా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతిపాదించిన జాబితాను గెజిటెడ్ అధికారులతో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపాలని, జాబితాలో అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ ఓఆర్ చట్టం లోని హక్కులు, అంశాలపై జిల్లాలోని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు కార్యచరణ రూపొందించి, ఆ ప్రకారంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు చట్టంలోని అంశాలు, హక్కులు వివరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ నెల ..మిగతా 2లో

## రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం



రౌడీయిజం నిర్వహిస్తున్న నలుగురిపై
కేసు నమోదు, ముగ్గురి అరెస్ట్
ఒకరిపై ఒకరు ఫిర్యాదు
ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో
కేసులు నమోదు
ఎలాంటి అసాంఘిక
కార్యకలాపాలను
ప్రోత్సహించకుండా
జిల్లా వ్యాప్తంగా కఠినమైన చర్య ల
అమలు
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

2

### భూభారతి చట్టంపై ప్రజలలో

## అవగాహన కల్పించాలి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి
జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్




2

# ట్రాఫిక్ నియమాలను ప్రజలందరూ పాటించాలి




## ప్రతి రైతుకు భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టాన్ని వివరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

30వ తేదీలోగా అవగాహన సదస్సుల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో పైలెట్ గ్రామాలలో ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అర్హులైన లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మిగతా గ్రామాలలో అర్హులైన వారి జాబితా రూపకల్పనకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, హౌసింగ్ పి.డి. బన్సీలాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
### ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించడమే సరైన చర్య
### బి సేఫ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ
### ట్రాఫిక్ నియమాల వాల్ పోస్ట ర్ ల ఆవిష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** ప్రజలందరూ ట్రాఫిక్ నియ మాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ తెలియజేశారు. బి సేఫ్ అనే ఆర్గనైజేషన్ మంగళవారం ఉదయం స్థానిక సెయింట్ జో సెఫ్ కాన్వెంట్ స్కూల్ లో ట్రాఫి క్ నియమాలపై ఏర్పాటుచేసి న అవగాహన సదస్సులో జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ము ఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు త మ కుటుంబ సభ్యులు, తల్లి దండ్రులు బయటకు వెళ్లే సమ యంలో హెల్మెట్ ను తప్పకుం డా ధరించే విధంగా ప్రోత్సహిం చాలని లేనియెడల వారిని బ యటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా వా హనం నడిపే క్రమంలో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడ పకుండా ఉండాలని తెలియజే యాలన్నారు. మైనర్లు వాహ నాలను నడపకూడదని తెలి యజేస్తూ వాహనాలు నడిపిన యెడల వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు కౌన్సెలిం గ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ చ ట్టపరమైన చర్యలు తీసుకోబ డతాయని తెలిపారు. ముఖ్యం గా ప్రతి ఒక్క వాహనానికి ఇ న్సూరెన్స్ చేసుకునే విధంగా ఉండాలని ప్రమాద సమయం లో కుటుంబం ఎవరిపైన ఆధా రపడకుండా ఇన్సూరెన్స్ ఉప యోగపడుతుందని సూచిం చారు. పట్టణంలో, రోడ్ల పై ఖ చ్చితంగా ట్రాఫిక్ ని యమాల ను పాటిస్తూ ఎలాంటి ప్రాణా నష్టం, ఆస్తినష్టం సంభవించ కుండా సరైన దారిలో పయని స్తూ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఉండాలని సూచించా రు. ఈ ట్రాఫిక్ నియమాలను తెలియజేసేలా ఉండే ఒక వాల్ పోస్టర్ ను అధికారులందరూ క లిసి ఆవిష్కరించారు. అనంత రం పిల్లలచే ట్రాఫిక్ నియమాల ను పాటిస్తామని, వారి కుటుం బ సభ్యులతో పాటింపజేసేలా ముందుండి ప్రోత్సహిస్తామని విద్యార్థులచే చెప్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలా బాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పె క్టర్ ప్రణయ్ కుమార్, బీసేఫ్ ఆ ర్గనైజేషన్ ఫౌండర్ గన్ శామ్ ఓజా, సభ్యులు మహిపాల్ రె డ్డి, అమూల్ ఓజ, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# భూభారతి చట్టంపై ప్రజలలో అవగాహన కల్పించాలి

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** భూభారతి చట్టంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల ని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్ర భుత్వ ముఖ్య కార్యదర్శి శాం తి కుమారి ఆదేశించారు. భూ భారతి, హౌసింగ్ రాజీవ్ యు వ వికాసం, డ్రింకింగ్ వాటర్ పై మంగళవారం రాష్ట్రంలో ని అ న్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న భూభారతి చట్టం తోపాటు హౌసింగ్ పై సదస్సు ల ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం జి ల్లాల్లోని పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసిన గ్రామాలలో అ మలు చేస్తున్న భూభారతి చ ట్టంపై హౌసింగ్ నిర్మాణం పై స మీ క్షించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో ప నులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా లో గూగుల్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. జిల్లాలో భూ భారతి చట్టం మండలాల్లో జరుగుతు న్న అవగాహన సదస్సులలో రైతులు, రైతు అసోసియేషన్, ఎన్ జి ఓలు, సిటిజన్స్, ప్రజా ప్రతినిధులు అందరూ సదస్సు లో పాల్గొనేలా చూడాలని, భూ భారతి పోర్టల్ పవర్ పాయిం ట్ ప్రజెంటేషన్ ద్వారా రైతుల కు అవగాహన కల్పించాలని, అవగాహన సదస్సులో రైతుల సమస్యలు, సందేహాలను ని వృత్తి చేయాలని, ఫిర్యాదుల ను స్వీకరించాలని ప్రతీ సద స్సులో ఎన్ని గ్రీవెన్స్ వచ్చా యో మినిట్ టూ మినిట్ త యారు చేయాలని కలెక్టర్ త హసీల్దార్లను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఒక్కొక్క మండలం లో రెవెన్యు



గ్రామంగా గుర్తించి భూ భారతి చట్టం పూర్తిగా అమలయ్యే వి ధంగా అన్ని చర్యలు చేపట్టాల ని అన్నారు. పైలెట్ గ్రామంగా ఎంపికైన వారికి వర్క్ షాప్ హైదారాబాద్ లో నిర్వహించ డం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో బెస్మేట్ వర కు పూర్తి చేసిన లబ్ధిదారుని అ కౌంట్ లో ప్రతి సోమవారం డ బ్బులు జమ చేయడం జరుగు తుందన్నారు. ఆదివారం నుండి సోమవారం వరకు వారం లో ఎంత మంది లబ్ధిదారులు బె స్మిట్ పూర్తి చేసుకుంటారో ఆన్ లైన్ లో అప్ లోడ్ అయిన వా రికి వెంటనే సోమవారం మ ధ్యాహ్నం లోగా లక్ష రూపాయ లు వారి అకౌంట్ లో జమ చే యడం జరుగుతుందన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్, గ్రౌండింగ్ వివరాలు

జిల్లాలోని 17 మండల/ము న్సిపాలిటీ లలో 17 పైలెట్ గ్రా మాల్లో ఎంపిక చేసిన ఇందిర మ్మ ఇళ్లు ఫేస్ 1 లో 2148 అ ప్రూవల్ అయిన వాటిలో మా ర్కవుట్, 1022 బెస్మిట్ 1022 లో ఆన్లైన్ 105, ఆఫ్ లైన్ 13. మొత్తం 118 బెస్మేటి పూర్తి చే యడం జరిగిందని అందులో 50 మందికి లక్ష రూపాయల చొప్పున లబ్దిదారుల అకౌంట్ లో జమ చేయడం జరిగింద న్నారు. ఫేస్ 2 లో మార్కవుట్ కానీ వాటిని వచ్చే నెల 5 వర కు పూర్తి చేయాలని తదనంత రం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల ని అన్నారు. అర్బన్, రూరల్, మున్సిపల్ కు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకో లేని వారికి ఎస్ ఎచ్ జి ద్వారా లోన్ ఇప్పించాలని అన్నారు.

అలాగే ఇళ్ల నిర్మాణం కొరకు మేస్త్రీలను మండలానికి 10 మందిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని అన్నారు.

1.ఆదిలాబాద్ , పిప్పలధారి
2) బజార్హత్నూర్, అంధ్గూడ
3) బేల, .......డోప్టాల
4)భీంపూర్, . బెల్సరిరాంపూర్
5) బోథ్ ...... కుచ్లాపూర్
6).గాధిగూడ. ...సాత్రి
7) గుడిహత్నూర్..వైజాపూర్
8). ఇచ్చోడ.........నవేగావ్
9. )ఇంద్రవెల్లి.........గట్టెపల్లి.
10) జైనథ్ ...........పిప్పర్వాడ
11) మావల.........వాఘపూర్
12) నార్నూర్........బాబాఝరి
13) నేరడిగొండ.....వాంకిడి
14) సిరికొండ......... రిమ్మ
15) తలమడుగు....లక్ష్మీపూర
16) తాంసి.........హస్నాపూర్
17) ఉట్నూర్....మత్తడిగూడ

పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఈ గూగుల్ మీట్ లో అదనపు కలెక్టర్ శ్యామలా దే వి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, సీఈఓ జితేందర్, సంభందిత అధికారులు, ఎంపీడీవో, ఎం పి ఓ, తదితరులు పాల్గొన్నా రు.



## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్
### జైనథ్, బేల లో జొన్నల కొను గోలు ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ల సౌకర్యార్థం స్థానికంగా ఏ ర్పాటు చేసిన దాన్యం కొనుగో లు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఆదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ కోరారు. అదిలా బాద్ జిల్లా జైనథ్, బేలా మా ర్కెట్ యార్డులలో జొన్నల కొ నుగోలు కేంద్రాన్ని ఎంపీ గోడం నగేష్ స్థానిక ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ తో కలిసి మంగళవా రం జొన్నల కొనుగోలు కేంద్రా లను ప్రారంభించారు. ఈ సం దర్భం గా క్వింటాలు మద్దతు ధర 3371 క్వింటాలు ధరతో కొ నుగోలు ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడు తూ ప్రతి ఎకరానికి 14 క్వింటా ళ్ల కొనుగోలుకు అనుమతి లభించిందదని చెప్పారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి జొన్న ల కొను గో లును వారు ప్రారంభించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు కల్పిస్తూ ప్రభుత్వాలు కొనుగోళ్లు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీ ఐ ద్వారా గత సీజన్లో 25 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోళ్లు చే శామన్నారు. జిల్లాలో పరిస్థితు లను బట్టి జొన్నలకొనుగోళ్లపై పరిమితిని పెంచాల్సిన అవస రం ఉందన్నారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ నాయకులు అధికారులు తది తరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆదిలాబాద్ జిల్లా ముందంజ

### జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు చట్ల ప్రవీణ్ కుమార్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలలో ఆదిలాబాద్ జిల్లా మెరుగైన ఫలితాలు చూపింద ని తెలంగాణ గెజిటెడ్ జూని యర్ లెక్చరర్స్ అసోసియేషన్ ( %ు+జీూా% 475 ) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లా ఇంట ర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఆదిలాబాద్ జాదవ్ గణేష్ కు మార్ ని కలిసి ఉత్తమ ఫలితా లు సాధించినందుకు సన్మానిం చారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్ట ర్ రాజార్షి షా చూపిన చొరవ అభినందనీయం అన్నారు. తె లంగాణ రాష్ట్రంలోని ఆదిలా బాద్ జిల్లాలో మాత్రమే జిల్లా కలెక్టర్ అధ్యాపకులచే కరదీపి కలను తయారు చేయించి, ప్ర తి కళాశాలకు అందజేశారు. ఇంటర్మీడియట్ విద్య కమిషన ర్ కృష్ణ ఆదిత్య 90 రోజుల ప్ర ణాళిక, అదేవిధంగా 30 రోజు ల ప్రణాళికలను తయారు చే యించి, విద్యార్థులను పరీక్షల కు సంసిద్ధం చేయించారు. ఇం టర్మీడియట్ విద్యాధికారి జా దవ్ గణేష్ కుమార్ నిరంతర పర్యవేక్షణ, విద్యార్థులకు సూ చనలు, సలహాలు ఇస్తూ అ ధ్యాపకులకు



తోడ్పాటును అం దించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యా పకుల పర్యవేక్షణ వలన ఈ ఉత్తమ ఫలితాలు సాధించామ ని జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాథోడ్ శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి ఉపేందర్ రెడ్డి, కమిటీ అడ్వైజర్ చేదల నరేష్, నరేం దర్ రెడ్డి, జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, వినాయక రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు: కె.అంజయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలలో మంచిర్యాల జిల్లా మెరుగైన ఫలితాలు సాధించిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో జనరల్ 54.48 శాతంతో 26వ ర్యాంకు, ఒకేషనల్ 61.68 శాతంతో 14వ ర్యాంకు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 67.85 శాతంతో 21వ ర్యాంకు, ఒకేషనల్ 77.13 శాతంతో 9వ ర్యాంకు సాధించడం జరిగిందని తెలిపారు.

## కార్మెల్ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కార్మెల్ హైస్కూల్లో ప్రి ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను ప్రిన్సిపాల్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ప్రీ ప్రైమరీ పిల్లల్ని సైతం ఆట,పాట మాటల్లో తర్ఫీదు ఇవ్వాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల సత్తా



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా వారినీ పలువురు అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో లక్షెటిపేట మున్సిపాలిటీ కు చెందిన లింగాల సంజయ్ ఇంటర్ సీఈసీ లో 500 కి 490 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రాణించాడు. ర్యాంకు సాధించిన సంజయ్ ను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిదంగా లక్షెటిపేట పట్టణంలోని కేజీబీవీ పాఠశాలకు చెందిన ఐ. రోషిని, 982 మార్కులు, ఎస్. పూజిత 971 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ప్రిన్సిపల్ అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదిలాబాద్‌కు 12వ స్థానం



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆ దిలాబాద్ జిల్లాకు రాష్ట్రంలో 12వ స్థానం లభించింది. గత మార్చి 5 నుంచి 20 వరకు ఇం టర్ పరీక్షలు జరిగాయి. అయి తే ప్రభుత్వం తాజాగా మంగళ వారం ఇంటర్ ఫలితాలను ప్రక టించింది. మొదటి సంవత్సరం లో 9106 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 4967 మం ది విద్యార్థులు ఉత్తీర్ణత సాధిం చారు. కాగా 54.55 శాతం ఉ త్తీర్ణత సాధించారు. అలాగే ద్వి తీయ సంవత్సరంలో 8890 మంది పరీక్షలు రాయగా 629 1 మంది విద్యార్థులు ఉత్తీర్ణుల య్యారు. కాగా 70.76 శాతం గా నమోదైంది. మొదటి సంవ త్సరంలో రాష్ట్రంలో 27వ స్థా నం నిలువగా, రెండవ సంవ త్సరం ఫలితాలు లో 12వ స్థా నంలో నిలిచింది. ద్వితీయ సం వత్సరంలో మెరుగైన స్థానం రావడం అభినంద నీయమని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాదవ్ గణేష్ పేర్కొన్నారు.

## మున్నూరుకాపు ఎన్నికలను గతంలో లాగే ఏకగ్రీవం చెయ్యాలి

### గజ్జి.రామయ్య. (నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు)

**కాగజ్ నగర్ రూరల్ : (ఏప్రిల్ 22) ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలోని మున్నూరు కాపు సంఘం యొక్క సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలనే తీర్మానం వెలువడినట్లు వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మున్నూరు కాపు సంఘం యొక్క పెద్దలు సిర్పూర్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గజ్జిరామయ్య, పుప్పాల సత్యనారాయణ, పెద్ద పెల్లి కిషన్ రావు, తాటి రామచందర్ లు కలిసి సమావేశమై నిర్ణయించి కులస్తులకు ముఖ్య సూచనలు తెలియచేస్తూ మన సంఘం కాచిగూడ మహాసభకు అనుబంధంగా పనిచేస్తోందని అలాగే ఈ సంఘం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నడూ ఎన్నికలు నిర్వహించలేదు. ప్రతిసారీ అన్ని మండలాల నాయకుల సమ్మతితో ఏకగ్రీవంగా నాయకులను ఎంపిక చేసుకుంటూ వస్తున్నాము. గతంలో కూడా శ్రీ కలికోట రమణయ్య, గజ్జల లక్ష్మణ్ ని, పోతుల రాజు లక్ష్మణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇప్పుడు కూడా అదే విధంగా అన్ని మండలాల మద్దతుతో, అలాగే అందరి సమక్షంలో సుంకరి తిరుపతి గారిని ఏకగ్రీవంగా నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా జరిగింది అని తెలిపారు. మన కుల సంఘాన్ని విచిన్నం చేసేలా ఎన్నికల నిర్వహించాలని చెబుతున్న విషయం లో ఎటువంటి నిజం లేదని కులస్తులు ఎవ్వరు వారి అసత్యపు విషయాలని నమ్మకూడదు, మునుపు జరిగిన విధంగానే ఈసారి కూడా ఏకగ్రీవ పద్ధతినే కొనసాగిస్తున్నాము అని మున్నూరుకాపు సంఘపు కుల పెద్దలు స్పష్టం చేశారు.



## స్థానిక రైతులకు అన్యాయం జరగకుండా చూడాలి

### ఇచ్చోడ, సిరికొండలలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

**ఇచ్చోడ రూరల్,/ సిరికొండ ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** రైతుల నుండి ధాన్యం కొను గోలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని, మహా రాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి వచ్చే రైతులను గుర్తించి వారి వద్ద నుంచి కొనుగోలు చేయ వ ద్దని,స్థానిక రైతులకు న్యాయం చేయాలని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ అన్నారు. మంగళ వారం ఇచ్చొడ మండల కేం ద్రంలోని మార్కెట్ యార్డులో, సిరికొండ మండల కేంద్రంలో నిర్వహించిన జొన్నల కొను గో లు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రా రంభోత్సవానికి ముఖ్య అతిథి గా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధ వ్ హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుకు శాలు వాతో సన్మానించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే అనిల్ జా ధవ్ మాట్లాడుతూ స్థానిక రై తులకు అన్యాయం జరగకుం డా చూడాలని, మహారాష్ట్ర నుండి వచ్చే జొన్నలకు తావి వ్వొద్దని, స్థానిక రైతులకు అ న్యాయం జరిగితే సహించ బో మని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కా ర్యకర్తలు పాల్గొన్నారు.





## మట్టి నమూనా సేకరణ

**భీమిని (ప్రజా జ్యోతి) ఏప్రిల్22** వ్యవసాయ కళాశాల జగిత్యాల నుండి %ూజుూ% విద్యార్థి అయిన శ్రీధర్ భీమిని మండలం లోని వాడల్ గ్రామం లో మట్టినమునలు సేకరించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో శ్రీధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు మట్టి పరీక్షలు చేసుకోవాల్సిందిగా కోరడం జరిగినది, మనభూమిలో ఉన్నటువంటి పోషకాల లభ్యత ఎంత ఉందో కచ్చితంగా తెలుసుకొని దానికి అనుకూలంగా శాస్త్రవేత్తలు సిఫారస్సు చేసిన ఎరువులను మోతాదులో వెయ్యాలి అని దీనివల్ల ఎరువుల వినియోగం తగ్గించవచ్చు అని,ఎరువుల పైన పెట్టె పెట్టుబడి తగ్గించుకోవచ్చు,అలాగే కాకుండా భూమిలో పేరుకు పోయిన భాస్వరం వంటి ఎరువులను మొక్కకు అందుబాటులోకి తీసుకు వచ్చే విధానం గురించి తెలుసుకొవడానికి మట్టిపరిక్షలు ఉపయోగ పడతాయి అని తెలిపారు.ఆదేవిదంగా వ్యవవసాయ విస్తరణ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ "మనిషికి రక్త పరీక్ష -నేలకు మట్టిపరిక్ష" ముఖ్యము అని నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిమిద ఉంది అని తెలిపారు ,అధిక రసాయన ఎరువులు వాడటం వల్ల కూడా పంటకు మంచి చేసే సూక్ష్మ జీవులు ఉధృతి తగ్గిపోతున్నాయి అని నేల కూడా కాలుష్యం అవుతుంది అని తెలిపారు ఈ వచ్చే వానాకాలం పంటకు ప్రతి రైతు కచ్చితంగా తన పంట పొలాల్లో,చెనులో కచ్చితంగా 10 టన్నుల పశువుల ఎరువులు వెయ్యాలి అని దీనివలన భూమిలో సేంద్రియ కార్బనం పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు,భూమిలో మంచి చేసే సూక్ష్మ జీవులను కాపాడాలి అంటే కేవలం పశువుల ఎరువుల,పచ్చి రొట్టె ఎరువుల వల్లనే అవుతుంది అని తెలిపారు,ఇట్టి కార్యక్రమంలో రైతులు పంజల శ్రీనివాస్ గౌడ్, కామేరా విట్ఠల్, సుమన్ ,%ాఖ% సలీం వివిధ రైతులు పాల్గొన్నారు.

## ఫకీర్ నాయక్ తండాలో భారీ అగ్నిప్రమాదం

### ఇళ్లు, పశువుల పాక దగ్ధం

### షార్ట్ సర్క్యూట్ తో జరిగినట్లు నిర్ధారణ



**సిరికొండ ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా మారుమూ ల సిరికొండ మండలంలోని ఫకీరు నాయక్ తాండా గ్రామం లో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీం తో ఓ ఇళ్లు, ఓ పశువుల పాక పూర్తిగా దగ్ధ మయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ అగ్ని ప్రమా దం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. సిరికొండ మండలం లోని ఫకీర్ నాయక్ తాండ గ్రా మంలో మంగళవారం ఉద యం గ్రామస్తులు అందరూ య దావిధిగా వ్యవసాయ పనుల నిమిత్తం, ఇతర పనులకు ఎక్కడి వారు అక్కడ వెళ్లి పో యారు.అయితే రాథోడ్ రెడ్డి, రాథోడ్ లాల కు చెందిన ఇళ్లు, పశువుల పాక లకు మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో గ మ నించిన స్థానికులు కేకలు వేస్తూ ఘటన స్థలానికి చేరుకు న్నారు. మంటలు ఆర్పడానికి తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఎం డ తీవ్రత కు మంటలు మరిం త చెలరేగాయి. మంటలు ఆర్పడానికి గ్రామస్తులు ఎంత ప్రయత్నించినప్పటికీ అదుపు లోకి రాలేదు. అగ్ని మాపక శ కటం కూడా వారికి అందుబా టులో లేదు. దీంతో ఆ ఇల్లు, పశువుల కొట్టం పూర్తిగా కాలి బూడిదైపోయాయి. ఈ ప్రమా దం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లుగా స్థానికులు చెబు తున్నారు. ఇంట్లో, పశువుల పాక లో ఉన్న సామాగ్రీలు సై తం ఈ ప్రమాదం లో కాళీ బూ డిద అయ్యాయి. దాదాపు రూ 10 లక్షల ఆస్థి సంబవించి ఉం టుందని అధికారులు అంచ నా వేస్తున్నారు. ఇంట్లో, పాక లో ఎవరూ లేని సమయంలో ఈ ప్రమాదం జరుగడం వల్ల ఎ లాంటి ప్రాణ నష్టం సంభ విం చ లేదని గ్రామస్థులు తెలిపా రు. ఈ మేరకు రెవెన్యూ అధి కారులు పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికి లేదు





### అంబేద్కర్‌ను అవమానపరి చింది కాంగ్రెస్సే

### తిమ్మాపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో గావ్ చలో అభియాన్

### దళితవాడలో అందరితో కలిసి

### భోజనం చేసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని, సూర్య చంద్రు లు ఉన్నంతవరకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రా జ్యాంగం మన దేశంలో అమల వుతుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అ న్నారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగ ళవారం రాత్రి తిమ్మాపూర్ గ్రా మంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించు కొ ని దళితవాడలో భోజనం చేసి న సందర్భంగా ఏర్పాటు చేసి న కార్యక్రమంలో ఆయన మా ట్లాడారు. అంబేద్కర్ ను అవ మానపరిచింది కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజె పి పార్టీపై దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. పంచ తీర్థాల పేరుతో అంబేద్క ర్ స్మారకార్థం కోట్లాది రూపా యల నిధులు వెచ్చించి అభి వృద్ధి చేపడుతుందన్నారు. అం బేద్కర్ కు భారతరత్న ఇచ్చి సత్కరించిన ఘనత బిజెపిదే నన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవా ల జిల్లా కన్వీనర్ సాం ప్లీ రమే ష్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజా క్, బైంసా మండల బిజెపి అ ధ్యక్షురాలు సిరం సుష్మారెడ్డి, నాయకులు పండిత్ రావ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్ సాయినాథ్, కో కన్వీ నర్ దేవదాస్, మాజీ ఎంపీటీసీ అశోక్, మాజీ సర్పంచ్ రమేష్, పెండ్ పెల్లి మాజీ సర్పంచ్ శ్రీని వాస్, బూత్ ఇన్చార్జిలు రామా రావ్, దుబాయ్ శీను, నాయకు లు చందర్ పటేల్, భోజరాం పటేల్, నాగన్న, సాయి, ఆ యా గ్రామాల నుండి బిజెపి నాయకులు, తిమ్మాపూర్ గ్రా మస్తులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత చదువులు చదివి కలలను సహకారం చేసుకోవాలి

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్




**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు ఉన్నత చదువుల ను చదివి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని అదిలాబాద్ పార్లమెంటు స భ్యులు గోడం నగేష్ పిలుపు నిచ్చారు.మంగళవారంజైనథ్ మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ సెకండరీ పాఠశాలలో పి యం శ్రీ వార్షికోత్సవం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే పాయల్ శంకర్, ఎంపీ గొ డం నాగేష్ లు ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ సం దర్భంగా ఎంపీ నాగేష్ మాట్లా డుతూ మధ్యాహ్న భోజనం తో పాటు విద్యార్థులకు అన్ని సౌక ర్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక పథకాలను ప్రవేశపెట్టా రన్నారు. చదువు పట్ల నరేంద్ర మోడీకి ఎంతగానో దూర దృష్టి ఉండడంతో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు టింకరింగ్ ల్యాబ్ లతోపాటు, రాష్ట్రంలో కొన్ని పాఠశాలను ఎంచుకొని పి ఎం శ్రీ కార్యక్రమా న్ని ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. పాఠశాలకు అవసర మైన నిధులను సమ కూర్చేం దుకు ఈ పథకం అందుబాటు లో ఉంటుందన్నారు. ఉపాధ్యా యులు ఇలాంటి సదుపాయా లు ఉపయోగించుకొని పాఠశా లను అభివృద్ధి చేస్తూ విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అం దించాలని కోరారు. అంతకు ముందు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ అదిలా బాదుకు యూనివర్సిటీలు ఏ ర్పాటు చేసేందుకు కేంద్రానికి లే ఖ రాయడం జరిగిందని తెలి పారు. అదిలాబాద్ జిల్లాను వి ద్యావ్యవస్థలో అగ్రగామిగా ని లిచేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిష త్ సెకండరీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు మద్ది లక్ష్మన్న, డీఈవో, ఉపాధ్యాయులు, ద యనాద్ రెడ్డి, రమేష్,రవీందర్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాణాలకు రక్ష హెల్మెట్

### ద్విచక్ర వాహన దారులకు

### ఉచి తంగా హెల్మేట్ లు అందించిన ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22,( ప్రజా జ్యోతి)** ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించా లని, హెల్మెట్ ప్రాణానికి రక్షణ కవచం లాంటి దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళ వారం సాయంత్రం స్థానిక కలెక్టర్ చౌరస్తా లో బి సేఫ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి న కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని హెల్మెట్ యొక్క ప్రాధా న్యతపై ప్రజలకు అవగాహన కల్పించి 30 హెల్మెట్లను ప్రజ లకు ఉచితంగా అందజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సంత కాల సేకరణలో తన వంతు సందేశాన్ని లిఖించి హెల్మెట్ మరియు ట్రాఫిక్ నియమాలపై ఉన్న పోస్టర్లను ఆవిష్కరించారు.



# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తాం

**రౌడీయిజం నిర్వహిస్తున్న నలు గురిపై కేసు నమోదు, ముగ్గురి అరెస్ట్**

**ఒకరిపై ఒకరు ఫిర్యాదు**

**ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు**

**ఎలాంటి ఆసాంఘిక కార్యకలా పాలను ప్రోత్సహించకుండా జి ల్లా వ్యాప్తంగా కఠినమైన చర్య ల అమలు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణచివేస్తామని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపీఎస్ స్పష్టం చేశారు. మంగళవారం ఆదిలా బాద్ రూరల్ మండలం పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమో దు చేయడం జరిగిందని తెలి పారు. రౌడీయిజం నిర్వహిస్తూ ఉన్న వారిపై కఠిన చర్యలు తీ సుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. నమోదైన రెం డు కేసుల వివరాలు., మొదటి కేసు క్రైమ్ నెంబర్ 114/25 లో సెక్షన్ 64 %తీ/ఃష 62, 296 (ఎ), 115 (2), 351 (3) తీ/ఃష% 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద స య్యద్ యాసిన్ ఏ జనాబ్, ముబారక్ ల పై కేసు నమోదు చేశామని తెలిపారు. రెండవ కేసు లో అదేవిధంగా క్రైమ్ నెంబర్ 117/25 తో 308 (5), 115(2), 351 (3) %తీ/ఃష% 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు న మోదు చేయడం జరిగిందని తె లిపారు. రెండవ కేసులో హబీ బ్, సర్దార్ పరారీ లో ఉ న్నార ని తెలిపారు. వారి పై కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నలుగురిపై ఆది లాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. రౌడీయిజం చేస్తూ డబ్బులు వసూలు చేసిన ఎ లాంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడిన వారిపై కఠి న చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రౌడీయిజం గ్రూపులు కట్టడం, డబ్బులు వసూలు చేయడం, ప్రజలను భయభ్రాం తులకు గురి చేయడం ఇలాం టి కార్యక్రమాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కిచక టీచర్ అరెస్ట్

**పాఠశాల విద్యార్థినుల పట్ల, టీచర్ పట్ల అసభ్యకరంగా ప్ర వర్తించి, లైంగికంగా వేధించిన పిఈటి టీచర్**

**షీ టీం ఫిర్యాదుతో ఒక కేసు, టీచర్ ఫిర్యాదుతో మరో కేసు**

**రెండు కేసులు మావల పోలీస్ స్టేషన్ లో నమోదు**

**పాఠశాల, కళాశాల విద్యార్థు లకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన**

**మహిళలు, యువతులు, వి ద్యార్థినిలు అత్యవసర సమ యాలలో ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించండి**

**ఆదిలాబాద్ షీ టీం నెంబర్ 8712659953**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22, (ప్రజా జ్యోతి)** పాఠశాల విద్యార్థి నుల పట్ల, మహిళా టీచర్ పట్ల అసభ్య కరంగా ప్రవర్తించి, లైంగికంగా వేధించిన ఓ కీచక టీచర్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆది లాబాద్ జిల్లాలోని మావల పో లీస్ స్టేషన్ లో మంగళవారం ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ మావ ల పాఠశాల లో పి ఈటిగా పని చేస్తున్న టీచర్ పై రెండు కేసు లు నమోదు చేసినట్లు ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సం దర్భంగా జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రక టన విడుదల చేస్తూ మావల మండలం జడ్పి హెచ్ ఎస్ పా ఠశాలలో పిఈటిగా విధులు ని ర్వర్తిస్తున్న గుండి మహేష్ (54) ఆదిలాబాద్ పట్టణం,పాఠశాల లో విద్యార్థినుల పట్ల అసభ్యక రంగా ప్రవర్తిస్తూ ఉన్న విషయా న్ని తెలుసుకొని, షీటీం ఆదిలా బాద్ ఫిర్యాదు చేయగా మావ ల పోలీస్ స్టేషన్ లో కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆ కీచక టీచర్ ను మంగళం వారం అరెస్టు చేసిన ట్లు తెలిపారు. టీచర్ పై నమో దైన కేసు వివరాలు క్రైమ్ నెం బర్ 159/25 తో 12 ఆఫ్ ఫో క్సో సెక్షన్ ప్రకారం కేసు నమో దు చేయడం జరిగిందని తెలి పారు. అదేవిధంగా ఒక యోగ టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవ ర్తించడం వల్ల టీచర్ ఫిర్యాదు తో మరొక కేసు నమోదు చేయ డం జరిగిందని, కేసు వివరాలు క్రైమ్ నెంబర్ 158/25 తో సెక్షన్ 75 బిఎన్ఎస్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కేసులలో వి ద్యార్థినుల పట్ల, మహిళా టీచ ర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిం చి, విద్యార్థుల యోగా టీచర్ శరీర భాగాలను మూడుతూ శారీరకంగా వేధించాడని బాధి తులు ఫిర్యాదు చేయడం జరి గిందని తెలిపారు. విద్యాబు ద్ధులను ఆటలను నేర్పవలసిన టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించ డం, శారీరకంగా వేధించడం సభ్య సమాజానికి చెడ్డ పేరును తీసుకొస్తుందని జిల్లా ఎస్పీ వ్యాఖ్యానించారు. ఈ సంద ర్భంగా షీ టీం బృందాలను మ రింత విస్తృతంగా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులు కలిగిన జిల్లాలోని మహిళలు యువ తులు, విద్యార్థినిలు ఆదిలాబా ద్ షీ టీం బృందాలను సంప్ర దించాలని తెలియజేశారు. ఆ దిలాబాద్ షీ టీమ్ బృందం ముఖ్యంగా విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగా హనాలను కల్పిస్తుందని తెలి పారు. ఎలాంటి అత్యవసర స మయంలోనైనా షీ టీం బృందా లను సంప్రదించాలంటే 8712659953 నంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు. అలాగే మద్యం సే వించి విధులకు రావడం జరు గుతుందని, ఇలాంటి ప్రవర్తన తో ప్రభుత్వం విధులు నిర్వ హించే వారిపై సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తూ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇతనిపై సం బంధిత శాఖకు శాఖపరమైన చర్యల నిమిత్తం సిఫార్సు చే యడం జరిగిందని తెలిపారు. విద్యార్థినిలు తల్లిదండ్రులకు ఎలాంటి సమస్యలైనా లైంగి క వేధింపుల పట్ల తెలిపినప్పు డు పోలీసులకు ఫిర్యాదు చే యాలని జిల్లా పోలీసు యం త్రాంగం ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

# వాహనాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలి






**ప్రతి వాహనాన్ని ఎప్పటికప్పు డు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**పోలీసు వాహన డ్రైవర్లకు శిక్ష ణ తరగతులు**

**ప్రతి వాహనంలో డాష్ కెమెరా ల ఏర్పాటు**

**వాహనం యొక్క ఇంజన్, పరి కరాలు, పనిముట్ల ఉపయో గా లు తెలుసుకోవాలి**

**సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబ రిచిన వారికి అవార్డులు, నగ దు రివార్డులు**

**వాహనాలు నడిపే క్రమంలో ప్ర తిక్షణం అప్రమత్తతతో ఉండాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పి ఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 22,( ప్రజా జ్యోతి)** వాహనాల నిర్వహణ క్రమం తప్పకుండా చేయాలని ప్రతి వాహనాన్ని ఇప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని పోలీసు వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులలో జి ల్లా ఎస్పీ అఖిల్ మహల్ సూ చించారు. మంగళవారం స్థాని క పోలీసు హెడ్ క్వార్టర్స్ సమా వేశ మందిరం లో మోటార్ వె హికల్ కార్యాలయంలోని జిల్లా పోలీసు అధికారుల వాహనాల కు జిల్లా పోలీసు డ్రైవర్లకు శి క్షణ తరగతుల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పాల్గొని సిబ్బందికి సూచనలు చేశారు. సందర్భం గా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహనం లో డాష్ కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగిం దని వాటిని సరైన విధంగా పద్ధ తిలో ఉంచుకోవాలని తెలియ జేసారు. డాష్ కెమెరాలు ప్రమా దాలు సంభవించినప్పుడు ఎం తగానో ఉపయోగపడతాయని తెలిపారు. అదేవిధంగా హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వహి స్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికి సమానమైన పనిని కల్పిస్తూ ఉండాలని, ఎవరిపై పక్షపాతం చూపించకుండా ఉండాలని అ ధికారులకు సూచించారు. వా హనాలను పార్కింగ్ స్థలాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని అనవసరంగా రోడ్లపై, ఇతర ప్ర దేశాలలో పార్కింగ్ చేయ కుండా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క వాహన డ్రైవర్ కి వాహనం గురించి పూర్తి అవగా హన కలిగి ఉండాలని ఎలాంటి సమస్యలు తలెత్తిన ప్రాథమి కంగా అంచనా వేసే విధంగా వాహనం యొక్క సాంకేతికత ను తెలుసుకొని ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఉండే ఒక వాహనానికి ఇద్దరు డ్రైవర్ల చొప్పున కేటా యించడం జరిగిందని, వాహా నం డ్రైవర్ల అందరికీ దాదాపు గా సమాన పనిని కల్పించాల ని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ లో డ్రైవర్లు ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలలో పాల్గొనకుండా ఉం డాలని, పోలీస్ స్టేషన్ అధికా రులు సూచించిన అనవసర మైన పనులలో తలదురుచ కుండా ఉండాలని సూచించా రు. వాహన నిర్వహణలో ఉత్త మ ప్రతిభ కనబరిచిన డ్రైవర్ల కు ప్రశంసా పత్రాలు నగదు రి వార్డులను అందజేసి ప్రోత్స హించడం జరుగుతుందని తెలి పారు. వాహన నిర్వహణపై, ప రిశుభ్రతపై ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహిస్తూ ఉండాలని అధి కారులకు సూచించారు. పోలీ స్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోర్ట్ డ యల్ 100 వాహనాలను సై తం పరిశీలించాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, ఎంటిఓ టి మురళి సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.